

నేడు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభ

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఎస్ఎఫ్ఐ కడప జిల్లా 29వ మహాసభలు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు జాలా సుమంత్ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని ప్రకాష్ నగర్ బాలుర సంక్షేమ హాస్టల్ ఎదుట కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా 29వ మహాసభ ఈనెల 9న నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి 200 మంది ప్రతినిధులు పాల్గొని రాష్ట్రంలోని, జిల్లా విద్యారంగ సమస్యలపై రాష్ట్ర విద్యారంగం అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేస్తామని అన్నారు. మహాసభల్లో జిల్లా వ్యాప్తంగా ప్రతినిధులతో పాటు అభ్యుదయ నాయకులు, విద్యా మేధావులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని విద్యార్థులు, ప్రజలు, విద్యా శ్రేయోభిలాషులను కోరుతున్నామని తెలిపారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు అఖిలేష్, నవీన్,కార్తీక్, ఎస్ఎఫ్ఐ నగర కమిటీ సభ్యులు మనోహర్, అఖిలేష్, రాజేష్, ఓంకార్, నరసింహ పాల్గొన్నారు.

బేస్ మట్టాలను కూల్చిన వారిపై
కేసు నమోదు చేయాలి

వ్యకా.స. జిల్లా ఉపాధ్యక్షులు జి.శివకుమార్
తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

వికలాంగులు నిర్మించిన బేస్‌మట్టాలను కూల్చి వేయడం దారుణమని, వారిపై కేసు నమోదు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి. శివకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2009వ సంవత్సరంలో 1428 సర్వే నెంబర్లో వికలాంగులకు ఇంటి పట్టాలిచ్చారని చెప్పారు. అప్పట్లో 15 మంది బేస్ మట్టాలు నిర్మించుకున్నారని తెలిపారు. అదే సర్వే నెంబర్లలో ఇద్దరు వ్యక్తులు ఆ స్థలం తమదంటూ కోర్టును ఆశ్రయించారని, ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు సైతం వికలాంగుల పక్షాన కోర్టుకు వెళ్లారని పేర్కొన్నారు. కేసు కోర్టులో ఉండగా పేదలకు పట్టాలు మంజూరు చేసినా భూములలోకి వెళ్లలేక పోయారని తెలిపారు. ఇదే అదునుగా భావించి కొప్పర్తి రామలక్ష్మమ్మ, వారి కుమారులు, దౌర్జన్యంగా రెండు రోజుల నుంచి వికలాంగులకు కేటాయించిన స్థలాలలో యంత్రాలతో పనులు ప్రారంభించారని చెప్పారు. ఆదివారం రెవెన్యూ అధికారుల ద ష్టికి తీసుకెళ్లినా, రాత్రికి రాత్రే భూమిని చదును చేసి బేస్ కట్టలు కట్టారని ఆరోపించారు. సోమవారం 1428 సర్వే నెంబర్లు పట్టాలు పొందిన పేదలు, వికలాంగులు తమ బేస్‌మట్టాల వద్దకు వెళ్లగా భూ కబ్జాదారులు వారి బంధు వర్గం వికలాంగుల పైనా, మహిళలపైనా రాయలేని పదజాలం వాడుతూ ఇనుపరాడులతో కర్రలతో దాడులకు తెగబడడం దుర్మార్గమని వారు విమర్శించారు. పేదలను భయపెట్టే పద్ధతుల్లో వ్యవహరిస్తూ వారి మీద దౌర్జన్యానికి దిగిన కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భూ కబ్జాదారులకు రెవెన్యూ అధికారులు వత్తాసు పలికితే పేదలతో భూ పోరాటం నిర్వహించైనా పేదలకు ఇళ్ల స్థలాలు సాధిస్తామని వారు హెచ్చరించారు. ధర్నా కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి సునీల్ కుమార్ మద్దతుగా మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సాన గోవిందస్వామి, బడబాగ్ని రవణమ్మ, నాయకులు హరి, అజయ్,లక్కిరెడ్డి వెంకట లక్ష్మమ్మ,మేరీ భాస్కర్, అరవింద్ పెద్ద సంఖ్యలో వికలాంగులు పేదలు పాల్గొన్నారు.



రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న పేదలు

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

- ఇద్దరు ఉద్యోగులు సస్పెన్షన్, మరో ఇద్దరికి ఛార్జి మెమోలు జారీ

ప్రజాశక్తి - కడప

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, ఈ వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ సభా భవనం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులందరూ తప్పనిసరిగా హాజరై వారి పరిధిలో అందిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా స్థాయిలో పిజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరవ్వని జిల్లా అధికారులకు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం నిమిత్తం పరిశీలన చేయకుండా సమస్యలకు సంబంధంలేని డాక్యుమెంట్లను, ఫోటోగ్రాఫ్‌లను అప్లోడ్ చేసినా ఎండార్స్మెంట్ రిపోర్టులు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందులో భాగంగా కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సరోజినీ నగర్ వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీ, సింహాద్రిపురం తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ / కంప్యూటర్ ఆపరేటర్‌లను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే సింహాద్రిపురం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌కు, ఏడి సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డుల కార్యాలయ పరిధిలోని విలేజ్ సర్వేయర్‌లకు ఛార్జ్ మెమోలను జారీ చేస్తూ, ఖాజీపేట మండలం ఎస్‌హెచ్‌ఒపైనా చర్యలు తీసుకోవాలని ఎస్‌పిని కలెక్టర్ ఆదేశించారు.



రత్నమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రులు, స్పీకర్, ప్రముఖులు

ఎంపీ రమేష్ తల్లికి ప్రముఖుల నివాళులు

ప్రజాశక్తి -ఎర్రగుంట్ల

రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ నాయుడు తల్లి చింతకుంట రత్నమ్మ మృతిచెందిన విషయం తెలిసిందే. మండలంలోని పొట్లదుర్తి గ్రామంలో ద్వాదశ దిన కార్యక్రమాన్ని మృతురాలి కుటుంబ సభ్యులు తమ స్వగ ృహంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు, జెసి అశ్విత్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బొజ్జల సుధీర్ రెడ్డి, రఘురామిరెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొని రత్నమ్మకు నివాళులు అర్పించారు. రమేష్ నాయుడు, సురేష్ నాయుడు కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశ్రామిక వేత్తలు, కూటమి నాయకులు , అనకాపల్లి జిల్లాకు చెందిన ప్రముఖ నాయకులు కార్యక్రమానికి విచ్చేసి రత్నమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించారు. పోలీసులు పెద్ద ఎత్తున పాల్గొని బందోబస్తు నిర్వహించారు.

వీధుల్లో చెత్తను సకాలంలో తొలగించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : వీధుల్లో పేరుకు పోయిన చెత్తను ఎప్పటికప్పుడూ శుభ్రం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మనోజ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం 30వ డివిజన్‌లో పర్యటించారు. సెవెన్ రోడ్స్ సర్కిల్, ఓల్డ్ బస్ స్టాండ్, గోకుల్ లాడ్జ్ సర్కిల్, వన్ టౌన్ సర్కిల్ వంటి ప్రధాన కూడళ్లను సందర్శించి, అక్కడ నిర్వహించబడుతున్న పారిశుధ్య పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. సామర్థ్యలోపాలు గమనించి, ఎదురైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారులన్నీ ఉదయం 6 గంటల లోపు శుభ్రం చేయాలని, వీధులలో చెత్త తొలగింపు పనులను వెంటనే చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సోమవారం కడపకు విచ్చేశారు. విమానాశ్రయంలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం జమ్మలమడుగు నియోజకవర్గం, పొట్లదుర్తి గ్రామంలో అనకాపల్లి ఎంపీ సి.ఎం. రమేష్ మాతృమూర్తి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి హరి ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న శ్రీనివాసరెడ్డి

ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎస్‌పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌పికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు అందజేశారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఎస్‌పి వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు.

శాస్త్రీయ ప్రతిభను వెలికి తీసేందుకే కౌశల్ పరీక్షలు

ప్రజాశక్తి - కడప అర్బన్

శాస్త్రీయ ప్రతిభను వెలికి తీయడానికి కౌశల్ పరీక్షలు ఉపయోగపడతాయని డిఇఒ డాక్టర్ షంషుద్దీన్ అన్నారు. సోమవారం కౌశల్ జిల్లా స్థాయి విద్యార్థులకు బహుమతుల ప్రదానం సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులలో శాస్త్రీయ ప్రతిభను పెంపొందించడానికి కౌశల్ టాలెంట్ పరీక్షలు దోహదపడుతున్నాయన్నారు. కౌశల్ జిల్లా కో-ఆర్డినేటర్ విజయమోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 103 పాఠశాలల నుంచి క్విజ్, రీల్స్, పోస్టర్ ప్రజెంటేషన్ కి సంబంధించి 1200 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. వారిలో పాఠశాల స్థాయి 980 మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారని చెప్పారు. వారి నుంచి 120 మంది జిల్లా స్థాయిలో పరీక్ష రాశారని పేర్కొన్నారు. వారి నుంచి 12 మందిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారని తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.1500 రెండో బహుమతి రూ.1000 నగదుతో పాటు మెమెంటో, ప్రశంసాపత్రాలను డిఇఒ అందజేశారు. కార్యక్రమంలో సైన్స్ మ్యూజియం క్యూరేటర్ రెహ్మాన్, సర్ సి.వి. రామన్, సైన్సు క్లబ్ కడప గౌరవాధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసులు, నిత్యానంద రెడ్డి, గంగాధర్, భోగా వెంకటసుబ్బయ్య, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్, స్కూల్ కోఆర్డినేటర్లు కృష్ణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, చెన్నయ్య, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్ర లేఖన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ 142వ వర్ధంతిని (డిసెంబర్ 12) పురస్కరించుకుని యోగి వేమన విశ్వవిద్యాలయం విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, సంచాలకులు ఆచార్య జి.పార్వతి ఆధ్వర్యంలో ఈనెల 6 నుంచి 12 వరకు బ్రౌన్ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మూడవరోజు సోమవారం ఉదయం 3, 4, 5 తరగతుల విద్యార్థులకు 'నచ్చిన చిత్రం' గురించి చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఇందులో గాంధీనగర్ మున్సిపల్, కేంద్రీయ విద్యాలయ, పుష్పగిరి, జి.ఆర్.టి.జి.వి.కె., శ్రీమారుతి సి.జి.ఆర్., శ్రీసాయి విద్యానికేతన్, సాయిబాబా, నాగార్జున మోడల్, శ్రీచైతన్య, బాలవికాస్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు 250 మందికి పైగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో బ్రౌన్ గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కలసపాడు

జాతీయ వృద్ధుల ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం పద్మావతి మహిళ మండలి వృద్ధాశ్రమంలో 25 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శైలజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో కంటి వైద్యనిపుణులు గౌరీ ప్రియ, జనరల్ మెడిసిన్ నాగయ్య, దంత వైద్యులు కళ్యాణ చక్రవర్తి, చెవి, ముక్కు, గొంతు వైద్యులు ముని మహేష్ బాబు పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. 25 మంది వృద్ధులకు పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. తదనంతరం వృద్ధులు పడుకొనే గదులు, వంట గది, పరిసరాలు పరిశీలించారు. అందరూ సమయానికి వేడి ఆహారం తీసుకొని సమయం తప్పకుండా మందులు వేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆశ్రమం సూపరింటెండెంట్ వెంకటరెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ స్వాతి, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, సిహెచ్ఒ, ఎంఎల్‌హెచ్ పి.నవీన్‌కుమార్, లక్ష్మీ, స్వాతి, హేమ, ఎఎన్ఎం విజయలక్ష్మి ఆశాలు పాల్గొన్నారు.



వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

మా సమస్యలు పరిష్కరించాకే..
టెయిలింగ్ పాండ్ ఎత్తు పెంచాలి

- యురేనియం ప్రాజెక్టు వద్ద కెకె కొట్టాల గ్రామస్తులు నిరసన

ప్రజాశక్తి - వేముల

ముందు తమ సమస్యలు పరిష్కరించిన తరువాత టెయిలింగ్ పాండ్ ఎత్తు పెంచాలని కె.కె. కొట్టాల గ్రామస్తులు పేర్కొన్నారు. కె.కె. కొట్టాల సమీపంలోని యురేనియం ప్రాజెక్టు నుంచి వెలువడే రసాయన పదార్థాలు నిల్వచేసే టెయిలింగ్ పాండ్ వల్ల 2018 నుంచి గ్రామస్తులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈనేపథ్యంలో గ్రామస్తుల సమస్యలు పరిష్కరించకుండా టెయిలింగ్ పాండ్ ఎత్తు పెంచేందుకు యురేనియం అధికారులు సోమవారం సన్నాహాలు చేస్తున్నారన్న సమాచారాన్ని తెలుసుకున్న గ్రామస్తులు టిడిపి నాయకులతో కలిసి గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. టైలింగ్ పాండ్ వద్ద టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి,పేర్ల శేషారెడ్డి, మబ్బుచింతలపల్లి శ్రీనాథ్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కెకె కొట్టాల గ్రామస్తులతో కలిసి టెయిలింగ్ పాండ్ వద్ద సమస్యలు పరిష్కరించిన తరువాత పాండ్ ఎత్తు పనులు ప్రారంభించడానికి సహకరిస్తామని నిరసన తెలియజేశారు. విషయం తెలుసుకున్న పులివెందుల ఆర్‌డిఒ చిన్నయ్య, పులివెందుల డిఎస్‌పి మురళీనాయక్ టెయిలింగ్ పాండ్ వద్దకు చేరుకుని నాయకులతోను, కె.కె. కొట్టాల గ్రామస్తులతో చర్చించారు. ఎన్నో ఏళ్ల నుంచి గ్రామస్తులు సమస్యలు ఎదుర్కొంటున్నారని నాయకులు వారికి చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నోసార్లు ఆర్‌డిఒ కార్యాలయంలో తమ గ్రామ సమస్యలను విన్నవించామని, అప్పటికి సానుకూలముగా స్పందిస్తారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. ఇప్పుడు టెయిలింగ్‌పాండ్ ఎత్తు పనులను ప్రారంభించేందుకు అధికారులకు ఎలా అనుమతులు ఇచ్చారంటూ ఆర్‌డిఒను ప్రశ్నించారు. స్పందించిన ఆర్‌డిఒ యురేనియం అధికారులు టెయిలింగ్‌పాండ్‌లో కేవలం మరమ్మతులు చేసేందుకు మాత్రమే అనుమతులు ఇచ్చామని చెప్పారు. టెయిలింగ్ పాండ్‌లో ఎటువంటి మరమ్మతులు లేవని, మరమ్మతుల పేరుతో ఎత్తు పెంచేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ టెయిలింగ్ పాండ్‌లో ఎత్తు పనులు కానీ, మరమ్మతుల పనులు కానీ చేయడానికి వీలు లేదని వారు గేటు వద్ద బైఠాయించారు. టిడిపి నాయకులతో డిఎస్‌పి, ఆర్‌డిఒ, తహశీల్దార్ రెడ్డి లక్ష్మి, యురేనియం అధికారులు మరోసారి చర్చలు జరిపారు. టెయిలింగ్‌పాండ్ ఎత్తు పనులను కొన్ని రోజులు పాటు వాయిదా వేసేందుకు అధికారులు ఒప్పుకోవడంతో గ్రామస్తులు, టిడిపి నాయకులు అక్కడి నుంచి వెను తిరిగారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆర్.కె. వ్యాలీ సిఐ ఉలసయ్య, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



యురేనియం ప్రాజెక్టు కార్యాలయం గేటు వద్ద నిరసన తెలియజేస్తున్న గ్రామస్తులు

కార్పొరేట్ల కోసమే నూతన విత్తనపు చట్టం

- ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో బిల్లు జిఒ పత్రాలు దహనం



జిఒ కాపీలను దహనం చేస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె : కేంద్ర ప్రభుత్వం చేస్తున్న విత్తన బిల్లు - 2025 పూర్తిగా ప్రయివేట్, కార్పొరేట్ విత్తన కంపెనీల ప్రయోజనాల కోసమే నూతన విత్తన చట్టం ఉపయోగపడుతుందని ఎపి రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి తెలిపారు. సోమవారం సికె దిన్నె మండలంలోని లింగారెడ్డి పల్లెలో నూతన బిల్లు కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ స్వదేశీ, విదేశీ విత్తన కంపెనీల లాభాలు, వాటి రక్షణ కోసం మాత్రమే ఈ బిల్లు ఉద్దేశించబడిందని పేర్కొన్నారు. నకిలీ, కల్తీ విత్తనాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు ఎలాంటి పరిహారం చెల్లించే బాధ్యత విత్తన కంపెనీలకు ఉండదని పేర్కొన్నారు. ఆ రకంగా ఇది పూర్తిగా రైతులకు వ్యతిరేకమైందని చెప్పారు. విత్తన కంపెనీలకు అనుకూలమైన చట్టం అన్ని రాష్ట్రాల హక్కులు హరించి వేస్తూ కేంద్రం విత్తన చట్టం తీసుకు వస్తుందని ఆయన తెలిపారు. తక్షణమే నూతన చట్టం బిల్లును ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య, మండల అధ్యక్షకార్యదర్శులు చిన్న సిద్దయ్య, శ్రీనివాసులురెడ్డి, రైతులు పాల్గొన్నారు

డ్రాగా ముగిసిన మ్యాచ్‌లు

ప్రజాశక్తి - కడప

ఎసిఎ అండర్ -14 ఇంటర్ జోనల్ క్రికెట్ టోర్నమెంటులో భాగంగా వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ సెంట్రల్ జోన్, విన్నర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. మొదటి ఇన్నింగ్స్ లో సెంట్రల్ జోన్ విన్నర్స్ జట్టు 300 పరుగులు చేసింది. వికెట్ నష్టపోకుండా 12 పరుగుల ఓవర్ నైట్ స్కోర్ తో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 74.1 ఓవర్లలో 268 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని ధన్విన్ 59, పండిత్ 47 పరుగులు చేశారు. సెంట్రల్ జోన్ విన్నర్స్ జట్టులోని జై వర్ధన్ నాథ్ అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి ఐదు, వికెట్లు తీసుకున్నాడు రామ్ కిరణ్ విన్నీ రెండు వికెట్లు తీసుకున్నాడు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన సెంట్రల్ జోన్ విన్నర్స్ జట్టు ఆట ముగిసే సమయానికి 26.0 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 66 పరుగులు చేసింది. రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టులోని సాత్విక్ మూడు వికెట్లు తీసుకున్నాడు. మ్యాచ్ డ్రాగ ముగిసింది. మొదటి ఇన్నింగ్స్ లో సెంట్రల్ జోన్ విన్నర్స్ జట్టు ఆధిక్యత సాధించింది.

కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో సౌత్ జోన్ విన్నర్స్ జట్టు, రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. మొదటి ఇన్నింగ్స్‌లో సౌత్ జోన్ విన్నర్స్ జట్టు 251 పరుగులు చేసింది. ఒక వికెట్ నష్టానికి 39 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 60.0 ఓవర్లలో 184 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. సౌత్ జోన్ విన్నర్స్ జట్టులోని రక్షణ సాయి ఐదు వికెట్లు, తరుణ్ కుమార్ రెడ్డి రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌత్ జోన్ విన్నర్స్ జట్టు ఆట ముగిసే సమయానికి 44.0 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. ఆ జట్టులోని మందీప్ 54, రక్షణ సాయి 48 పరుగులు చేశారు. రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టులోని రోహిత్ రెండు, హేమచంద్రనాయక్ రెండు వికెట్లు తీసుకున్నారు. మ్యాచ్ డ్రాగా ముగిసింది. మొదటి ఇన్నింగ్స్ లో సౌత్ జోన్ విన్నర్స్ జట్టు ఆధిక్యత సాధించింది.



ఆరు వికెట్లు తీసిన లోకేష్, చెరో ఐదు వికెట్లు తీసిన జయవర్ధన్, సాయి

కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్, నార్త్ జోన్ విన్నర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. మొదటి ఇన్నింగ్స్‌లో రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్టు 179 పరుగులు చేసింది. ఆరు వికెట్ల నష్టానికి 30 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన నార్త్ జోన్ విన్నర్స్ జట్టు 64.1 ఓవర్లలో 131 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని శ్రీరామ్ 35 పరుగులు చేశాడు. రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జట్టులోని లోకేష్ రెడ్డి అదుతేంగా బౌలింగ్ ప్రదర్శించి ఐదు వికెట్లు తీసుకున్నాడు. ఉనాయిస్ రెండు వికెట్లు తీసుకున్నాడు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్టు ఆట ముగిసే సమయానికి 41.0 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. ఆ జట్టులోని కుశాల్ 33, చరణ్ 32 పరుగులు చేశారు. నార్త్ జోన్ విన్నర్స్ జట్టులోని రుత్విక్ అదుతేంగా బౌలింగ్ ప్రదర్శించి ఐదు వికెట్లు తీసుకున్నాడు. మ్యాచ్ డ్రాగా ముగిసింది. మొదటి ఇన్నింగ్స్ లో రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్టు ఆధిక్యత సాధించింది.

బిఎల్‌ఒ విధుల నుంచి మినహాయించాలి

ప్రజాశక్తి - కలసపాడు

సచివాలయ ఉద్యోగులకు బిఎల్‌ఒ విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని సోమవారం తహశీల్దార్ మధురవాణికి సచివాలయ ఉద్యోగుల విన్నవించారు. ఈ సందర్భంగా యునైటెడ్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధేశ్వరరెడ్డి మాట్లాడుతూ సెలవు రోజుల్లో బిల్‌ఒ విధుల పేరిట సమావేశాలు నిర్వహించరాదని విజ్ఞప్తి చేశారు. తహశీల్దార్ సానుకూలముగా స్పందించి సచివాలయ ఉద్యోగులకు బిఎల్‌ఒ విధుల నుంచి మినహాయించి ఇతరకుల కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కలసపాడు డిజిటల్ అసిస్టెంట్ సగిలి రాజేష్ పాల్గొన్నారు.

అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి - కడప

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సభా భవన్ సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జెసి అదితి సింగ్‌తో పాటు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కడప మండలం పాళెంపల్లె గ్రామానికి చెందిన పి.చంద్రశేఖర్ రెడ్డి తన భూమిని ఆన్ లైన్ చెసి పరిష్కారం చేయాలని కోరారు. పోరుమామిళ్ల మండలం బెస్త వీధికి చెందిన షేక్ పరిదా భర్త ఖాజారంతుల్లా తనకు సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నానని ఇంతవరకు వ్వలేదని వాపోయారు. కడప మండలం మోడమీదపల్లె గ్రామానికి చెందిన మద్దిక మౌనిక తనకు ప్రభుత్వం తరుపున కొత్త గృహం కావాలని అర్జీ సమర్పించారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

మండల పరిధిలోని స్థానిక అంగడివీధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సోమవారం ఆ పాఠశాల పూర్వపు ఉపాధ్యాయురాలు స్వరూపారాణి స్టడీ మెటీరియల్‌ను ఎంఇఒ-2 రమాదేవి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుజాత మాట్లాడుతూ ఇంతకుముందు ఇక్కడ పని చేసిన స్వరూప రాణి విద్యార్థులకు రూ. 9వేలు విలువ చేసే అన్ని సబ్జెక్టుల స్టడీ మెటీరియల్ అందజేశారన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆమె సాయం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్ బాబు, సుకుమారి, అగ్గిరప్ప, మాధవి ,శ్రీనివాసులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు విసి ప్రశంస

ప్రజాశక్తి - కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయ పరిధిలోని జాతీయ సేవా పథకం వాలంటీర్లు హిమాచల్ ప్రదేశ్‌లోని మనాలిలో నవంబర్ 22 నుంచి ఈ నెల 1 రకు జరిగిన అడ్వెంచర్ క్యాంపులో సాహసాలను ప్రదర్శించిన వలంటీర్లను విశ్వవిద్యాలయ విసి బెల్లంకొండ రాజశేఖర్ ప్రశంసించారు. అడ్వెంచర్ క్యాంపు కంటింజెంట్ లీడర్ వైవీయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.లలితా సారథ్యంలో వెళ్లిన వాలంటీర్లు విజయవంతంగా పూర్తి చేసుకుని సోమవారం విశ్వవిద్యాలయ విసిని ఛాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా విసి వాలంటీర్ల స్వీయ ఆలోచనలను, అక్కటి అనుభవాలను విన్నారు. వారిని అభినందించారు. జీవితంలో ఆటంకాలను అధిగమించే ధైర్యం ఇలాంటి కార్యక్రమాల ద్వారా అల వాడతాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాజగోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.



భూపేష్‌ను సన్మానిస్తున్న చైర్మన్, డైరెక్టర్స్

మత్స్య సహకార సంఘాలను బలోపేతం చేయాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

మత్స్య సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి సూచించారు. ఎపి రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ చైర్మన్‌గా యాటగిరి రాంప్రసాద్‌ను నియమించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ టిడిపి కార్యాలయంలో సోమవారం భూపేష్‌రెడ్డిని సన్మానించారు. అనంతరం భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. మీకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచించారు. రాంప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంత బాధ్యతను అప్పగించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్, భూపేష్‌రెడ్డికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మత్స్య సహకార సంఘాల డైరెక్టర్లు బెస్త శ్రీనివాసులు, సంజీవరాయుడు, బాలుడు, బాలు, సురేష్, వెంకటేష్, రాంప్రసాద్‌ను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టిటిడి కల్యాణ మండపాన్ని పరిశీలిస్తున్న భానుప్రకాష్‌రెడ్డి

త్వరలో అందుబాటులోకి టిటిడి కల్యాణ మండపాలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

టిటిడి కల్యాణమండపాలను ప్రజలకు త్వరలో అందుబాటులోకి తెస్తామని టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని టిటిడి కల్యాణమండపాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. పులివెందుల నియోజకవర్గంలో ఆరు టిటిడి కల్యాణమండపాలున్నాయని, వాటి పనులు త్వరలో పూర్తిచేయాలని ఎండోమెంట్ ఎస్‌సిని కోరారు. రాష్ట్రంలో 274 కల్యాణమండపాలను ఆధునీకరిస్తామన్నారు. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లులను త్వరలో మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని భానుప్రకాష్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ శశిభూషణ్‌రెడ్డి, నాయకులు మహేశ్వర్‌రెడ్డి, శివమోహన్ రెడ్డి, వర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

వృషభాచలేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి నిధులు కేటాయించాలి

వేంపల్లె : వేంపల్లెలోని వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి టిటిడి బోర్డు ద్వారా నిధులు కేటాయించాలని ఆ దేవస్థానం చైర్మన్ పివి రమణ కోరారు. సోమవారం గండి క్షేత్రం విచ్చేసిన టిటిడి పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్‌కు రమణ ఆధ్వర్యంలో పాలక మండలి సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. నిధులు లేకపోవడంతో దేవస్థానం అభివృద్ధి కుంటుపడుతోందన్నారు. విషయాన్ని టిటిడి బోర్డు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

గండి అంజన్నను దర్శించుకున్న టిటిడి మెంబర్

చక్రాయపేట : గండి క్షేత్రంలోని వీరాంజనేయ స్వామిని సోమవారం టిటిడి బోర్డు మెంబెర్ జి.భాను ప్రకాష్ రెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు కేసరి స్వామి, రాజా రమేష్ స్వామి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గండి ఆలయం అభివృద్ధికి టిటిడి నిధులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శశిభూషణ్ రెడ్డి, కె.రామచంద్రారెడ్డి, సుష్మ, గాలి హరి, దశరథ, ఈశ్వర్ రెడ్డి, నవీన్, శ్రీరాములు పాల్గొన్నారు.



భోజనం వడ్డిస్తున్న ఆలయ చైర్మన్, దాతలు

అన్నదానానికి సహకరించండి

ప్రజాశక్తి - చాపాడు

అల్లాడుపల్లె శ్రీవీరభద్రస్వామి దేవస్థాన ఆవరణలో ప్రతి సోమవారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలు సహకరించాలని ఆలయ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్ కోరారు. సోమవారం ఆలయ ఆవరణలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, పల్లకీసేవ నిర్వహించారు. భద్రకాళి సమేత వీరభద్ర స్వామి అన్నదాన సత్రంలో అన్నదానం చేశారు. అల్లాడుపల్లెకు చెందిన గోసుల వీరారెడ్డి, పద్మావతి దంపతుల ఆర్థికసాయంతో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేకల బాబు, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

దువ్వూరు : దెబ్బతిన్న ఉల్లి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యఉలు ఎవి రమణ కోరారు. ఆమేరకు ఆయన సోమవారం తహశీల్దార్ సంజీవరెడ్డికి వినతిపత్రమిచ్చారు. భారీ వర్షాలకు ఉల్లి పంట దెబ్బతిని రైతులు చాలా నష్టపోయారని వివరించారు. రెండున్నర ఎకరా (హెక్టార్)కు రూ.50వేలు ఇస్తామని సిఎం చంద్ర బాబు ప్రకటించారని తెలిపారు. రెండు నెలలు దాటినా ఆ హామీ నెర వేరలేదన్నారు. రైతు సేవా సమితి మైదుకూరు నియో జకవర్గ కార్య దర్శి మాడిశెట్టి సహదేవుడు, మండల నాయకులు అర్థాకుల కృష్ణయ్య, కటారు రాఘవేంద్ర, అడ్డాకుల పట్టాభిరామయ్య, కడియం సీతారాముడు పాల్గొన్నారు.

మరుగుదొడ్లకు తలుపులు ఏర్పాటు

చాపాడు : నరహరిపురం జడ్‌పి హైస్కూల్ బాలికల మరుగు దొడ్లకు విద్యా కమిటీ చైర్మన్ సి.నారాయణరెడ్డి తలుపులు ఏర్పాటు చేశారు. నాడు-నేడులో నిర్మించిన బాలికల మరుగుదొడ్లకు తలుపులు సరఫరా చేయలేదు. ఈ పరిస్థితుల్లో మరుగుదొడ్లు బాలికలకు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను గుర్తించిన చైర్మన్ తన సొంత నిధులతో రూ.10,300 వెచ్చించి నాలుగు టాయిలెట్లను అందుబాటులోకి తెచ్చారు. హెచ్‌ఎం నరసింహ శాస్త్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనను అభినందించారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో సీనియర్ అసిస్టెంట్ మృతి

ప్రజాశక్తి - తొండూరు



కుమారి (ఫైల్‌ఫొటో)

మదూరు గ్రామ సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తొండూరు తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్‌గా జి.కుమారి (42) మృతి చెందారు. ఆమె పులివెందులకు వెళుతుండగా లారీ, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. కుమారి మృతి పట్ల తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, సహచర ఉద్యోగులు, ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నారు.

ఆటో స్టాండ్ సమస్యను పరిష్కరించాలని వినతి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

స్థానిక ఆటోస్టాండ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, గౌరవ అధ్యక్షులు జి.ఏసుదాసు కోరారు. ఆ మేరకు సోమవారం వారు జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డికి వినతిపత్రమిచ్చారు. అనంతరం విజయ్ మాట్లాడుతూ జమ్మలమడుగు సబ్ రిజిస్టర్ ఆఫీస్ పక్కనే ఉన్న ఆటోస్టాండ్‌లో బహిరంగ మూత్ర విసర్జన నిషేధిత బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. సిమెంట్ ఫ్లోరింగ్ వేయించాలన్నారు. దుర్వాసనతో ఆటోస్టాండ్‌లో ఉన్న కార్మికులు, రిజిస్ట్రేషన్ కొచ్చిన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆటోడ్రైవర్లు నిత్యం స్టాండ్‌లోనే ఉండడం వల్ల వారు తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సులభ్ కాంప్లెక్స్ ఉన్నప్పటికీ వినియోగించుకోవడంలో అవగాహన లేకపోవడంతో ప్రధాన సమస్యగా కనిపిస్తోందన్నారు. జమ్మలమడుగులో వ్యాపార సముదాయాలు చాలా ఉన్నప్పటికీ వాటిలో పనిచేస్తున్న కార్మికులకు కాలకృత్యాల సదుపాయాల్లేవన్నారు. ఎక్కడ చోటు కనిపిస్తే అక్కడే మూత్ర విసర్జన చేయడంతో అటు పర్యావరణానికి, ఇటు ప్రజలకు హాని కలిగేలా తయారైందన్నారు. జమ్మలమడుగులో ప్రభుత్వ భవనాలకు సైతం బాత్రూముల సౌకర్యం లేదని తెలిపారు. ఈ సమస్యలన్నీ దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆటో కార్మికులు శీను, ప్రభాకర్, వలి, రెడ్డి, శీనునాయక్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు పురపాలిక పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ప్రత్యేకంగా తయారు చేసిన మోడల్ టెస్ట్ పేపర్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాక్ అసెంబ్లీకి వెళ్లి ప్రతిభ చూపిన పాఠశాల పదవ తరగతి విద్యార్థి ఉదయశ్రీని సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అహల్యాబాయి మాట్లాడుతూ నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం తయారు చేయబడిన ఈ మోడల్ టెస్ట్ పేపర్స్ విద్యార్థులకు ఎంతగానో ఉప యోగ పడతాయన్నారు. పరీక్షల భయాన్ని పోగొట్టి విద్యార్థులకు సులభతరం చేస్తుందని వివరించారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవి కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు నిరంతరం తోడ్పడుతుందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. గ్రామానికి చెందిన దాత బాలఓబన్న సహకారంతో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామయ్య, భైరవేశ్వర, గోపాల్, బాల సుబ్బయ్య, వెంకట రమణ పాల్గొన్నారు.



విద్యార్థులకు మెటీరియల్ అందజేస్తున్న ఉపాధ్యాయులు

స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యం : బీటెక్ రవి



టిడిపిలో చేరిన వారితో బీటెక్ రవి, నాయకులు

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక సంస్థలు వస్తున్న నేపథ్యంలో వైసిపి, కాంగ్రెస్ పార్టీల నుండి సోమవారం టిడిపిలోకి దాదాపు 50 కుటుంబాలు చేరాయి. టిడిపి పులివెందుల ఇన్‌ఛార్జి బీటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో వైసిపి నేతలు కటిక నాగరాజా, అలవలపాడు సంటెన్న, కాంగ్రెస్ నేత ఆరుశేర్ల సుబ్బరాయుడు, వారి అనుచరులు టిడిపిలో చేరారు. అనంతరం బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనను చూసి ఆయా పార్టీల నుండి టిడిపిలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఇటీవల ముస్లిం మైనార్టీ నేతలు, ప్రస్తుతం బలిజ సంఘం, వడ్డేర సామాజిక వర్గం పార్టీలో చేరారన్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన చంద్ర (దిల్ మ్యాగే) అనుచరులు 17న పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. వైసిపి కనుమరుగువుతుందన్నారు. జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపికి 10 వేలు మెజార్టీ వస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, హౌసింగ్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి, డైరెక్టర్ గోగుల మల్లికార్జున, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

బాధితులకు అండగా సిఎంఆర్‌ఎఫ్ : రఘునాథ్‌రెడ్డి

కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య చికిత్స చేయించుకున్న నిరుపేదలకు సిఎంఆర్‌ఎఫ్ అండగా ఉంటుందని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. వేంపల్లెకు చెందిన వల్లెపు కుమారికి కూటమి ప్రభుత్వం సిఎంఆర్‌ఎఫ్ కింద వైద్య ఖర్చులకు డబ్బులు మంజూరు చేసింది. స్థానిక టిడిపి కార్యాలయంలో సిఎంఆర్‌ఎఫ్ చెక్కును రఘునాథ్‌రెడ్డి అందజేశారు. టిడిపి మైనార్టీ మహిళ నాయకురాలు షేక్ రజియా, సహకార కార్యదర్శి అబ్దుల్ రెహమాన్, టిడిపి యువ నాయ కులు, పఠాన్ ఇస్మాయిల్, మొండోడు గౌస్ బాబా, పట్టణ అధ్యక్షులు నామా వేమకుమార్, గిరి, పాల్గొన్నారు.



సైకాలజీ మెటీరియల్స్‌తో విద్యార్థులు, జెవివి నాయకులు

సైకాలజీ మెటీరియల్ వితరణ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

స్థానిక జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో సోమవారం టెట్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు శాసనమండలి మాజీ సభ్యులు, జెవివి రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు సహకారంతో అందజేసిన సైకాలజీ మెటీరియల్స్‌ను సైకాలజీ నిపుణులు ప్రొఫెసర్ నాగేశ్వరరావు జెవివి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు విద్యార్థులతో మాట్లాడుతూ క్వశ్చన్ పేపర్ అప్లికేషన్ ఓరియంటెడ్‌గా వస్తుందని, కాన్సెప్ట్ పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలన్నారు. ఈ మెటీరియల్ అందరూ బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్‌ను ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. ఉద్యోగాలు ఇవ్వలేని స్థితిలో నిరుద్యోగ భృతి ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కమిటీ సభ్యురాలు సునీత, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, కల్యాణ్ కృష్ణ, కో-ఆర్డినేటర్ బాల నరసింహులు విద్యార్థులు పాల్గొన్నారు

రికార్డు నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - చాపాడు

ఎరువుల విక్రయాల నమోదు రికార్డుల నిర్వహణ తప్పనిసరిగా ఉండాలని కమలాపురం ఎడిఎ నరసింహారెడ్డి సూచించారు. మండల పరిధిలోని ఎరువుల దుకాణాల్లో సోమవారం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయా ధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ-పాస్ యంత్రాల్లో ఉన్న నిల్వలు, భౌతికంగా అందుబాటులో ఉన్న ఎరువుల బస్తాలను లెక్కించారు. రికార్డుల నిర్వహణ కచ్చితంగా ఉండాలని యజ మానులకు సూచించారు. ఎరువుల దుకాణాల్లో తనిఖీకి ఇతర డివిజన్ నుంచి కేటాయించారని ఎఒ దేవీ పద్మలత తెలిపారు. రికార్డులు ఎప్పటికప్పుడు సిద్ధం చేస్తూండాలని సూచించారు.

జమ్మలమడుగు :ఎరువులను ఎమ్మార్పీకే విక్రయించాలని పులివెందుల సహాయ వ్యవసాయ సహాయకులు ఎవి ప్రభాకర్‌రెడ్డి దుకాణ యజమానులకు సూచించారు. జమ్మలమడుగులో సోమవారం ఆయన ఎరువుల దుకాణలను తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎఒ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

ప్రజాశక్తి - జమ్మలమడుగు



మాట్లాడుతున్న షేక్ సర్దార్

మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధ వారం ఉదయం 10 గంటల నుండి జమ్మల మడుగు హ్యూమన్ రైట్స్ ఆఫీసులో ప్రజాదర్బార్ (ప్రజా సమస్యల పరి ష్కారం కోసం)ను నిర్వహిస్తున్నామని షేర్ సామాజిక న్యాయం కోసం అంతర్జాతీయ పౌర, మానవ హక్కుల మండలి అధ్యక్షులు షేక్ సర్దార్ తెలిపారు. ఆ మేరకు సోమవారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఎలాంటి సమస్యలైనా తమ కార్యాలయాన్ని సంప్రదిస్తే సమస్యను పరిష్క రించేందుకు కృషి చేస్తామన్నారు. పేద, మధ్య తరగతి, సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు. మెరుగైన వైద్యం, విద్య, ఉద్యోగాల కోసం పోరాడుదామని, ఎక్కడ ప్రజలకు అన్యాయం జరిగితే అక్కడ న్యాయం కోసం తమ సంఘం పని చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తమకు ఉన్న హక్కులను తెలుసుకోవాలని ఆయన సూచించారు.

లోకేష్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 15 ఏళ్లపాటు అధికారంలో ఉండడం ఖాయమని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, రాష్ట్రం స్పీడ్‌కు బ్రాండ్ అని అమెరికాలోని డల్లాస్‌లో ఐటి శాఖ మంత్రి లోకేష్ చెప్పడం హాస్యాస్పదమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. కూటమి పాలనలో 18 నెలలకే ప్రజలకు తలకు బొప్పి కట్టిందని విమర్శించారు. 15 ఏళ్ల కూటమి అధికారంలో ఉంటే ప్రజలకు గోచిపాత కూడా మిగలదని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. కూటమి పాలనలో రాష్ట్రం అప్పుల్లో అద్భుతమైన అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి జీవనాడీ లాంటి శ్రీశైలం డ్యాంకు ప్రమాద ఘంటికలుమ్రోగుతున్నట్లు తులసిరెడ్డి తెలిపారు. ఇప్పటికైనా మాటలు తగ్గించి చేతల్లో పనితనాన్ని చూపించాలని ఆయన హితవు చెప్పారు.



బొమ్మేపల్లిలో పిఆర్‌కు స్వాగతం పలుకుతున్న సర్పంచ్, నాయకులు

గ్రామ కమిటీలే పార్టీకి బలం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

గ్రామ కమి టీలే వైసిపికి బల మని ఆ పార్టీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ సమ న్వయకర్త పి.రామ సుబ్బారెడ్డి తెలిపారు. మైలవరం గ్రామ పం చాయతీ, జమ్మలమడుగు రూరల్ పి.బొమ్మేపల్లి గ్రామ పంచాయతీ, పెద్దముడియం మండలం ఎన్.కొట్టాలపల్లి, చిన్నముడియం గ్రామ పంచాయతీలో సోమవారం ఆయన గ్రామ/మండల అనుబంధ, గ్రామ కమిటీల నియామక రచ్చబండ సమావేశాన్ని నిర్వ హిం చారు. వైసిపి బలో పేతంపై దృష్టి సారించాలని సభ్యులకు సూ చించారు. కమిటీలో భాగస్వామ్యం అయ్యే వ్యక్తి గ్రామం లో చు రుగ్గా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. వైసిపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గిరిధర్‌రెడ్డి, బొమ్మేపల్లి సర్పంచ్ రామనాథ్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, కొమెర్ల జగదీష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా 'వేమా'

ప్రజాశక్తి - చాపాడు

అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వేమా రాజశేఖర్‌రెడ్డిని నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్ రెడ్డి తెలిపారు. వేమా రాజశేఖర్‌రెడ్డి సత్యసాయి జిల్లా, కదిరి నియోజకవర్గానికి చెందిన వ్యక్తిగా పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన వారు రెడ్డి యువత, మహిళలను కలుపుకొని ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేయాలని జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు.



వేమా రాజశేఖర్‌రెడ్డి



కృష్ణారెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి

క్రమశిక్షణ, నిజాయితీకి మారుపేరు కృష్ణారెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

నీతి, నిజాయితీగా 64ఏళ్ల న్యాయవాదిగా దివంగత ఎస్.కృష్ణారెడ్డి సేవలందించడం ఆయన గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనమని హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు కోర్టులో సీనియర్ న్యాయవాదిగా సేవలందించిన ఎస్.కృష్ణారెడ్డి సేవలకు గుర్తుగా కోర్టులోని బార్ అసోసియేషన్‌లో ఆయన చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ న్యాయవాదిగా కృష్ణారెడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది మెట్టుపల్లి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కృష్ణారెడ్డి క్రమశిక్షణకు మారుపేరన్నారు. ఆయన మనవడు డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆయన చిన్నచిన్న విషయాల్లో సైతం సమయపాలనను కచ్చితంగా పాటించే వారని తెలిపారు. క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఇతరులకు సహాయం చేయడంలో ముందుండేవారిని తెలిపారు ఆయన నేర్పిన క్రమశిక్షణ వల్ల తామీరోజు మంచి స్థాయికి రాగలిగామని గుర్తు చేశారు. చిత్రపటావిష్కరణ చేసినందుకు బార్ అసోసియేషన్‌కు కుటుంబ సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. మరో సీనియర్ న్యాయవాది గంగిరెడ్డి చిత్రపటం ఆవిష్కరించారు. రణ జరిగింది. కార్యక్రమంలో ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, సీనియర్ న్యాయవాదులు శ్యామ్‌సుందర్ రెడ్డి, పీవీ సుధాకర్‌రెడ్డి, కోర్టు సిబ్బంది, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వికలాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షాకీర్ హుస్సేన్ పేర్కొ న్నారు. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ సం దర్భంగా సోమవారం షాకీర్ హుస్సేన్ ఆధ్వ ర్యంలో అనిబిసెంట్ మున్సి పల్ హైస్కూల్ ప్రాం గణంలో ఘ నంగా నిర్వ హించారు. దు ప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంద్ర ధనస్సు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ప్రభుత్వానికి ధన్య వాదాలు తెలిపారు. గౌస్‌పీర్, హనుమంతు, సావిత్రి, కృష్ణవేణి, మాబు, అంజలి, సుబ్బయ్య వికలాంగులు పాల్గొన్నారు.